ప్రజావాణికి వెల్లువెత్తిన వినతులు

అర్జీలు తీసుకుంటున్న కలెక్టర్, అధికారులు

పెద్దపల్లి, మార్చి17: పెద్దపల్లి కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి వినతులు వెల్లువెత్తాయి. వివిధ సమస్యలపై వినతి పత్రం ఇచ్చేందుకు జనం బారులు తీరారు. రామగుండం నియోజక వర్గంలో గత ప్రభుత్వం హాయం ఎంపికైన ఇందరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీ చేయాలని కలెక్టర్‌ను కోరారు. అదనపు కలెక్టర్ దాసరి వేణుతో కలిసి కలెక్టర్ కోయ శ్రీహర్ష దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి అర్జీలలకు ప్రాధాన్యత నిచ్చి పెండింగ్‌లో పెట్టకుండా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం వేలం సొమ్ము జమ చేయాలి

పెద్దపల్లి, మార్చి17: 2022 -23 యాసంగి ధాన్యం వేలం సొమ్ము ప్రభుత్వానికి సకాలంలో జమ చేయాలని అదనపు కలెక్టర్ దాసరి వేణు రైస్ మిల్లర్లను ఆదేశించారు. ధాన్యం వేలం డబ్బుల జమపై కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో. రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో సోమవారం సమావేశమయ్యారు. 2022-23 యాసంగి ధాన్యం పంటను ప్రభుత్వం వేలం వేసిందని, ధాన్యాన్ని దక్కించుకున్న రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి వేలం డబ్బులు పూర్తిస్థాయిలో చెల్లించాలని సూచించారు. ప్రభుత్వం పలుమార్లు గడువు పొడిగించినప్పటికీ రైస్ మిల్లర్లు కొంతమంది దాన్యం జమ చేయడం లేదని అదనపు కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. సమావేశంలో పౌర సరఫరాల సంస్థ డీఎం శ్రీకాంత్, డీఎస్‌వో రాజేందర్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఈజీఎస్ సామాజిక తనిఖీ ప్రజా వేదిక

ఓదెల, మార్చి 17: మండలంలోని 22 గ్రామాల్లో జరిగిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీ ప్రజా వేదికను సోమవారం నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయ అవరణలో ఓదెల మండల 15వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదికను డీఆర్‌డీఓ కాళిందిని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో మండలంలోని గ్రామాల్లో 1-4-2023 నుండి 31-3-2024 వరకు ఈజీఎస్ పథకంలో జరిగిన పనులపై ఆడిట్ జరిగింది. ఈ సందర్భంగా 2,200 వివిధ కారణాల వలన జరిమానా విధించారు.ఈజీఎస్ పనుల్లో గ్రామాల్లో పేదలకు పని కల్పించడం వలన ఉపాధితో పాటు గ్రామాలకు ప్రభుత్వం నుంచి తగిన నిధులు రానున్నట్లు డీఆర్‌డీఓ పేర్కొన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. జాబ్ కార్డులతో పాటు రికార్డులన్ని సవ్యం గా ఉండేలా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని కోరారు. సమావేశంలో మండల ప్రత్యేకాధికారి రంగారెడ్డి, విజిలెన్స్ అధికారి పంజాల కొమురయ్య గౌడ్, ఎంపీడీఓ తిరుపతి, ఎంపీవో షబ్బీర్ పాషా,ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

రేపు ఆయుర్వేద వైద్యశిబిరం

గోదావరిఖని, మార్చి 17: ఆర్జీ-1 సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఆర్‌సిఓఏ క్లబ్‌లో మాత రిసెర్చి ఇన్‌స్టిట్యూట్ ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ విశ్వనాథ మహర్షి ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్యశిబిర నిర్వహించనున్నట్లు ఆర్జీ-1 అధికార ప్రతినిధి కిరణ్‌బాబు పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు జరుగు వైద్యశిరాన్ని సింగరేణి ఉద్యోగులు, పారిశ్రామిక ప్రాంత ప్రజలందరూ వినియోగించుకోవాలన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOT FOR SALE
★హైదరాబాద్‌లో మరో న్యూయార్క్ లాంటి 4వ సిటీ మహేశ్వరం, ముచ్చర్ల, కందుకూరులో ప్లాట్లు, విల్లాలు & ఇండ్లు అమ్మబడును. శ్రీశైలం హైవేకి మహర్దశ... ఆలస్యం చేయకండి... నేడు తక్కువ ధరలో కొనండి - రేపు కోటీశ్వరులు కండి. మహేశ్వరంలో ఓపెన్ ప్లాట్ రూ. 6,000/-కే గజం. సంప్ర: 8008091512.
NT-330660

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

పాదయాత్రలో కోరుకంటిచందర్‌కు మద్దతుగాదివ్యాంగుడు

కోరుకంటి చందర్‌కు బొట్టు పెడుతున్న మహిళ

అంబేద్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న నాయకులు

పెద్దపల్లిలో ర్యాలీగా పాదయాత్ర బృందం

మహాపాదయాత్రకు అడుగడుగునా ఘన స్వాగతం

- బొట్టు, మంగళ హారతులతో మహిళల స్వాగతాలు
- పాదయాత్రికులకు దోసకాయలు, చల్ల ప్యాకెట్లను అందిస్తున్న ప్రజలు

పెద్దపల్లి, మార్చ్ 17(నమస్తే తెలంగాణ)/పెద్దపల్లి/ పాలకుర్తి/ పెద్దపల్లి రూరల్: తెలంగాణ రైతుల కన్నీళ్లను తుడిచేందుకు గోదారి తల్లికి ప్రత్యేక పూజలతో ప్రారంభమైన గోదారి తల్లి కన్నీటిగోస మహాపాదయాత్రకు అడుగడుగునా ఘన స్వాగతం లభిస్తున్నది. పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గంలోని గోదావరిఖని గోదావరి నుంచి ఎర్రవల్లి వరకు కొనసాగే 180 కిలోమీటర్ల మహా పాదయాత్ర గోదావరి తీరం నుంచి ఉదయం 10.30 గంట లకు గోదావరి తల్లికి ప్రత్యేక పూజలతో ప్రారంభమైంది.

యాత్ర సాగిందిలా..

మొదట గోదావరి తీరంలోని శివుడు, సమ్మక్క గద్దెల వద్ద ప్రత్యేక పూజలు చేసి పాదం కదిపారు. అక్కడి నుంచి గోదావరిఖనిలోని గంగానగర్ మీదుగా జీఎం కాలనీ సమీపంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్దకు చేరుకున్నారు. అక్కడ తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలలు వేశారు. అక్కడి నుంచి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ క్రాస్ రోడ్డు, మేడిపల్లి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేశారు. రామగుండం క్రాస్ రోడ్డు వద్ద బీఆర్ఎస్ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి స్వాగతం పలికారు. అక్కడి నుంచి అంతర్గాం మండలం మల్యాలపల్లి,కుందన్‌పల్లి, పాలకుర్తి మండలం బసంత్‌నగర్, ధర్మారం క్రాస్, పెద్దపల్లి మండలంలోని అందు గులపల్లి, అప్పన్నపేట మీదుగా బంధంపల్లిలోని స్వరూప గార్డెన్‌కు చేరుకుంది. మొదటి రోజు 30 కిలోమీటర్ల మేర పాదయాత్ర పూర్తయింది. ప్రతీ కూడలి వద్ద పాదయాత్ర బృందానికి మహిళలు పూలు చల్లుతూ మంగళహారతులు పడుతూ బొట్టు పెడుతూ స్వాగతం పలికారు.

వృద్ధుడిని చేరదీసిన అధికారులు

- సికింద్రాబాద్ ఆశ్రమానికి తరలింపు

పెద్దపల్లి రూరల్, మార్చి 17: వయసు మీద పడి అచేతనావస్థకు చేరిన ఓ గుర్తు తెలియని వృద్ధుడిని జిల్లా సంక్షేమ శాఖ అధికారులు అక్కున చేర్చుకున్నారు. వైద్య చికిత్సల అనంతరం సికింద్రాబాద్‌లోని మదర్ థెరిస్సా మిషనరీస్ చారిటబుల్ ట్రస్టు ఆశ్రమానికి తరలించి మానవతను చాటుకున్న సంఘటన సోమవారం పెద్దపల్లిలో జరిగింది. సంక్షేమశాఖాధికారుల వివరాల ప్రకారం నాలుగు రోజుల క్రితం పెద్దపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో అచేతనావస్థలో పడి ఉన్న వృద్ధుడిని గుర్తించిన స్థానికులు జిల్లా సంక్షేమ శాఖ అధికారులకు సమాచారం చేరవేయడంతో అక్కడికి చేరకుని విరవాలు సేకరించిన అధికారులు అతని పేరు రాధాకృష్ణగా గుర్తించి వెంటనే పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానకు చికిత్స నిమిత్తం తరలించి ప్రథమ చికిత్స జరిపించారు. చికిత్స అనంతరం అతనిని చూసుకునే వారు ఎవరు లేరని తేలడంతో జిల్లా ఉన్నతాధికారుల ఆధేశాల మేరకు జిల్లా సంక్షేమశాఖ అధికారి పి వేణుగోపాల్ రావు ఆదేశాలతో ఎఫ్ఆర్‌వో స్వర్ణలత తన సహచరులతో కలిసి సికింద్రాబాద్‌లోని మదర్ థెరిస్సా మిషనరీస్ ఆఫ్ చారిటబుల్ ట్రస్టు వృద్ధశ్రమానికి తరలించారు.

సీఎండీ స్ఫూర్తితో నిర్ధేశించిన ఉత్పత్తి సాధన

స్వీట్లు తినిపిస్తున్న అధికారులు

గోదావరిఖని, మార్చి 17: కార్మిక చైతన్య యాత్ర ద్వారా సింగరేణి సీఎండీ బలరాం ఇచ్చిన స్ఫూర్తి, ఉద్యోగులకు ఉత్పత్తి, ఉత్పదాకతపై కల్పించిన అవగాహనతో ఉద్యోగులందరు కలిసి కట్టుగా నిర్ధేశించిన ఉత్పత్తి లక్ష్య సాధన సాధ్యమైందని సింగరేణి ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్ పేర్కొన్నారు. 2024-25 సంవత్సరానికి గాను ఓసీపీ 5లో 36లక్షల టన్నుల వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని 15 రోజుల ముందే సాధించడం పట్ల సోమవారం ఓసీపీ 5లో ఉద్యోగులకు స్వీట్లు పంపిణీ చేసి మాట్లాడారు. 36.19లక్షల టన్నుల లక్ష్యానికి గాను 36.19లక్షల టన్నుల ఉత్పత్తి సాధించి 106శాతంను 15 రోజుల ముందుగాను సాధించడం జరిగిందన్నారు. ఈ ఉత్పత్తితలో భాగస్వాములు అయిన అధికారులను, సూపర్‌వైజర్లు, ఉద్యోగులు, యూనియన్ నాయకులను జీఎం ప్రత్యేకంగా అభినందించారు. పీవో కే చంద్రశేఖర్, సేఫ్టీ అధికారి పొనుగోటి శ్రీనివాస్, ఇంజినీర్ రమేశ్, సూపరిండెంట్ ఆఫ్ మైన్స్ అనిల్ గబలే, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, డిప్యూటీ మేనేజర్ పెరుమాళ్ళ శ్రీనివాస్, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ ప్రభుదాస్, ఉద్యోగులు ఉన్నారు.

ప్రజా పాలన కాదు .. దగాకోరు పాలన ..!

- అధికార పార్టీకి పోలీసుల వత్తాసు
- బీఆర్ఎస్ నాయకుల ఆరోపణ

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

కమాన్‌పూర్, మార్చి 17: రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను దగా చేస్తూ కాలం గడుపుతున్నదని, అందుకే రాష్ట్రంలో కొనసాగుతున్నది ప్రజా పాలన కాదని, దగాకోరు ప్రభుత్వమని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. కమాన్‌పూర్ ప్రెస్ క్లబ్‌లో సోమవారం వారు మాట్లాడారు. అకారణంగా మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డిని సస్పెన్షన్ చేయడం శోచనీయమన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు ధర్నాలు చేస్తే కేసులు పెట్టే పోలీసులు అధికార పార్టీ నాయకులను మాత్రం చూసీచూడనట్లుగా ఉంటున్నారని విమర్శించారు. ఇటీవల జూలపల్లిలో కాంగ్రెస్ నాయకుడు ఓ మహిళను కించపర్చుతూ మాట్లాడినా చర్యలు తీసుకోలేదని, బాధితురాలితో పాటు ఆమెకు మద్దతుగా నిలిచిన వారిపైనా పోలీసులు కేసులు పెట్టారని ఆరోపించారు. కేవలం కాంగ్రెస్ నాయకుడి ఫిర్యాదు మాత్రమే తీసుకొని కేసు నమోదు చేయడమేంటని ప్రశ్నించారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, యూత్ మండల అధ్య క్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, మహిళా విభాగం అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, మాజీ ఉప సర్పంచులు పోలు దాసరి సాయికుమార్, జాబు సతీశ్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీ మల్లు, నాయకులు నీలం శ్రీనివాస్, తోడేటి రాజిర్, గుర్రం శంకర్, పొట్ల శంకర్, ఎలబోయిన రామ్మూర్తి పాల్గొన్నారు.

కాపర్ వైర్ చోరీ

ఓదెల, మార్చి 17: కొలనూర్ గ్రామంలోని రైతుల వ్యవసాయ పంపు సెట్ల వద్ద కాపర్ వైర్లను గుర్తు తెలియని దొంగలు ఆదివారం రాత్రి చోరీ చేసినట్లు రైతులు తెలిపారు. రైల్వే ట్రాక్ పక్కన గల వ్యవసాయ భూముల వద్ద ఉన్న కరంట్ ఇంజిన్‌లకు ఏర్పాటు చేసుకున్న వైర్లను రాత్రి వేళ దొంగలు కట్ చేసుకుని ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. బోయిని మల్లేశ్, తోట తిరుపతి, రాజకొమురయ్య, బొంగాని సదయ్య, బైరి సదయ్య, జంగం కొమురయ్య ఇంకా ఇతర రైతుల వైర్లను దొంగలు తీసుకువెళ్లినట్లు పేర్కొన్నారు. కాపర్ వైర్ల కోసం ఇలా దొంగలు తరుచూ చోరీలకు పాల్పడుతున్నట్లు వాపోతున్నారు. ఈ విషయంలో పోలీసులు నిఘా పెట్టాలని ఈ ప్రాంత రైతులు కోరుతున్నారు. వైర్లు తరచూ చోరీకి గురవడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నామన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి, మార్చి17: ఆర్మీ ఉద్యోగార్థులకు ఉచిత శిక్షణ అందించేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులకు మెడికల్, ఫిజికల్ టెస్ట్, రాత పరీక్ష నిర్వహించి అర్హత పొందిన అభ్యర్థులకు భోజనం, వసతితో ఉచిత శిక్షణ అందిస్తామని పేర్కొన్నారు. ఆసక్తిగల యువకులు ఆన్‌లైన్‌లో అగ్నిపథ్‌కు దరఖాస్తు చేసుకొని, ఆ ఫారంతో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కార్యాలయంలో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. వివరాలకు 94401 67222, 8333044460, 95736 88952 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

జూలపల్లి, మార్చి 17 : తేలుకుంటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి మణిక్రాంత్, ఏడో తరగతి విద్యార్థి సాన్విశ్రీ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 16న సుల్తానాబాద్‌లో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో 100, 400 మీటర్ల పరుగు పందెంలో ప్రతిభ చూపారు. ఈ సందర్భంగా ఎంఈవో సరస్వతి, హెచ్ఎంలు రవీందర్, సునీత, వ్యాయామ ఉపాధ్యాయుడు దాసరి రమేశ్, ఉపాధ్యాయులు సంజీవరెడ్డి, మహే శ్, శ్రీనివాస్, రజిత, వ్యాసకృష్ణ, గోపాల్, రాజశేఖర్, శారద, సీఆర్పీ సతీశ్ అభినందించారు.

ధర్మారంలో ప్రైవేట్ దవాఖాన సీజ్

ధర్మారం, మార్చి 17 : మండల కేంద్రంలోని సూర్య ఆదిత్య నర్సింగ్ హోమ్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ప్రసన్న సోమవారం సీజ్ చేశారు. రాత్రి 8 నుంచి 11 గంటల వరదాకా ఆ దవాఖానలో విస్తృతంగా తనిఖీలు చేశారు. నిబంధనలు పాటించకుండా దవాఖాన నిర్వహిస్తుండడంతో సీజ్ చేసినట్లు జిల్లా వైద్యాధికారి ప్రకటించారు. ఈ దవాఖాన నిర్వహణ లోపాలపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదులు అందాయి. కలెక్టర్ ఆదేశాల మేరకు 15 రోజుల క్రితం నోటీసులు సైతం జారీ చేశారు.

యువతను మోసం చేసిన కాంగ్రెస్

ముత్తారం, మార్చి 17: తాము అధికారంలోకి వచ్చాక లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తానని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ గెలిచాక యువతను మోసం చేసిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి ఆరోపించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో ఉపాధి లేక యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నదన్నారు. యువతకు ఉపాధి కల్పించే విధంగా ప్రభుత్వ ఆ దిశగా అడుగులు వేయాలని కోరారు. మహిళలకు రూ. 2500 వెంటనే అమలు చేయాలని, కల్యాణలక్ష్మి పథకంలో తులం బంగారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

మల్లు స్వరాజ్యం కాలనీలో వసతులు కల్పించండి

కోల్‌సిటీ, మార్చి 17: గంగానగర్ శివారులో 25 ఏళ్లుగా గుడిసెలు వేసుకొని ఉంటున్న మల్లు స్వరాజ్యం కాలనీ ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వై యాకయ్య కోరారు. ఈమేరకు సోమవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంలో ఇళ్లు నిర్మించుకున్న పేదలకు ఇంటి పట్టాలు, నంబర్లు ఇవ్వాలనీ, విద్యుత్, మంచినీరు, రోడ్లు, డ్రైనేజీ వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ పథకం అమలు చేసి రూ.5లక్షలు మంజూరు చేయాలని కోరారు. మౌలిక సదుపాయాలు లేక కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ఈ సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, నగర పాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ జే.అరుణ శ్రీకి వినతి పత్రం అందజేశారు.కార్యక్రమంలో పట్టణ కమిటీ కార్యదర్శి మహేశ్వరి, సారయ్య, కాలనీ వాసులు సృజన, కృష్ణకుమారి, సులోచన, పద్మ, అరుణ జ్యోతి, రజిత, సరిత, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

మోసం..కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉంది

కోల్‌సిటీ, మార్చి 17: మోసం అనేది కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉందని తెలంగాణ రక్షణ సమితి (డెమోక్రటిక్) యూత్ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఈదునూరి నర్సింగ్ ఆరోపించారు. ఈమేరకు సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల ముందు అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అడ్డగోలుగా హామీలు ఇచ్చి తీరా అధికారం వచ్చాక పూటకో మాటతో పబ్బం గడుపుకుంటుందని ఆరోపించారు. ముఖ్యంగా యువతను మోసం చేసిందనీ, నిరుద్యోగ యువతకు రూ.4వేల జీవన భృతి ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీ గుర్తుకు లేనట్టు ఉందని విమర్శించారు. రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ వర్గాల యువతకు రూ.12లక్షల రుణం మంజూరు చేయాలన్నారు. దళిత బంధును రూ.12లక్షలకు పెంచుతామనీ, తెల్ల కార్డు కలిగిన ప్రతి మహిళకు నెలకు రూ.2500లు ఇస్తామంటే నమ్మి ఓటు వేశారన్నారు. నమ్మించి గొంతు కోయడంలో కాంగ్రెస్ తర్వాతే ఏ పార్టీ అయినా అని ఎద్దేవా చేశారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలో యూత్ డిక్లరేషన్‌పై చర్చించి అమలు చేయాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు. అబద్ధాలకు ప్రాణం పోస్తే అది కాంగ్రెస్ పార్టీ అవుతుందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే 420 వాగ్దానాలను అమలు చేస్తామని చెప్పి ఏడాదిన్నర గడిచినా పురోగతి లేదని ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకపోతే యువత సత్తా చూపిస్తామని హెచ్చరించారు.

ఇటుక బట్టీల కార్మికులకు సౌకర్యాలు కల్పించాలి

పెద్దపల్లి రూరల్, మార్చి 17: పెద్దపల్లి మండలంలోని ఇటుకబట్టీల్లో కార్మికులుగా పనిచేస్తున్న ఒడిశా కార్మికుల పిల్లలకు విద్యతో పాటు కార్మికులకు అవసరమైన ఇతర మౌళిక వసతులు కల్పించాలని సీపీఎం పెద్దపల్లి మండల కార్యదర్శి కల్లెపల్లి అశోక్ అన్నారు. ఇటీవల ఇటుకబట్టీల్లో జరిగిన పలు సంఘటనలపై రాష్ట్ర పార్టీపిలుపులో భాగంగా సోమవారం మండలంలోని రాఘవాపూర్, రంగాపూర్ శివార్లలో గల ఏఎన్ఆర్ బట్టీ ఇతర ఇటుక బట్టీలను సందర్శించి పలు విషయాలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఇటుకబట్టీల యజమానులు ఒడిశా కార్మికుల పొట్ట కొట్టేవిదంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కార్మికులతో సుమారు 17 నుంచి 19 గంటల పాటు పనులు చేయించుకుంటున్నారని ఆరోపించారు. ప్రధానంగా కార్మికుల పిల్లలకు చదువు కునే అవకాశం కల్పించాలని సంబంధిత అధికారులను కోరారు. కార్యక్రమంలో మోదుంపల్లి శ్రావణ్, కుమ్మరి నవీన్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

యువ ఉద్యోగులపైనే సంస్థ భవిష్యత్

యైటింక్లయిన్ కాలనీ మార్చి 17 : యువ ఉద్యోగుల పనితీరుపైనే సంస్థ భవిష్యత్తు ఆధారపడి ఉందని ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని వకీలుపల్లి గనిలో మరమ్మతులు పూర్తి చేసుకున్న కంటిన్యూస్ మైనర్ యంత్రానికి ప్రత్యేక పూజలు నిర్వహించి గనిలోకి పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గనిలో ఈ భారీ యంత్రం గతంలో నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించిన తరువాత మరమ్మతులకు బ్రేక్ డౌన్ చేసినట్లు తెలిపారు. మరో మూడేళ్లత సంవత్సరాలు నిరంతరాయంగా బొగ్గు ఉత్పత్తికి ఏలాంటి విఘాతం లేకుండా ఈ యంత్రం పని చేస్తోందని తెలిపారు. యువ ఉద్యోగులు వివిధ డిజిగ్నేషన్‌లలో పని చేయడానికి ముందుకు రావడం లేదని గుర్తు చేశారు. దీని వల్ల సంస్థ భవిష్యత్ ప్రమాదంలో పడే అవకాశముంటుందన్నారు. సంస్థకు ఉజ్వల భవిష్యత్ ఉండాలంటే విద్యావంతులైన యువత నూతన టెక్నాలజీపై అవగాహన పెంచుకుని అన్ని రకాల పనులు చేయడానికి ముందుకు రావాలన్నారు. భవిష్యత్తులో మహిళా ఉద్యోగుల పాత్ర ఘననీయంగా పెరగనుందన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు కార్యదర్శి జీ. రవీందర్, ప్రాజెక్టు అధికారి ఎ. నేహ్రూ, ఏరియా ఇంజినీర్ నర్సింహరావు, ఎస్ ఓటుజీఎం ఎం.రాముడు, రక్షణాధికారి ఎస్. సంతోష్‌కుమార్, గని మేనేజర్ రవికిరణ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలి

జ్యోతినగర్, మార్చి 17: పెద్దపల్లి జిల్లాలోని నిట్టూరు గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలిని ఎస్సీ కులం పేరుతో దూషించిన నిట్టూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన రోహిత్‌కుమార్, ఆర్ వినోద్, కే సమ్మయ్యపై చర్యలు తీసుకోని సస్పెండ్ చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులు జాతీయ ఎస్సీ కమిషన్ మెంబర్ వడ్డెపల్లి రాంచందర్‌ను కోరారు. సోమవారం ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని వీఐపీ గెస్ట్‌హౌజ్‌లో కలిసి వినతిపత్రం అందజేసి విన్నవించారు. ఎస్సీ ఎస్టీ మహిళా ఉపాధ్యాయురాలని అవసరాల కోసమే...అని వేధింపులకు గురిచేసి, అవమానించిన ముగ్గురు ఉపాధ్యాయులను సస్పెండ్‌కు జిల్లా కలెక్టర్, డీఈఓకు ఆదేశాలు జారి చేయాలని కోరారు. అలాగే ఎలాంటి తప్పు చేయని బాధిత ఉపాధ్యాయురాలి భర్త లింగమల శంకరయ్యను కుట్రపూరితంగా తప్పుడు ఫిర్యాదుతో సస్పెండ్ చేయించిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఇక్కడ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యాక్షుడు మామిడిపల్లి బాపయ్య, కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, మైస రాజేశ్, ఆకునూరి బాల అంకుశ్, ఎక్కిరాల రమేశ్, ఉన్నారు.

కాంగ్రెస్ నాయకుడిపై దాడి

కమాన్‌పూర్, మార్చి 17: కమాన్‌పూర్‌లో నివాసం ఉంటున్న మహమ్మద్ యూసుఫ్ (లల్లూ) పై గడప కృష్ణమూర్తి, దాసరి గట్టయ్య దాడి చేశారని, తాను తప్పించుకుని బయటకు వచ్చానని, దీనికి ప్రత్యక్ష సాక్షులు కూడా ఉన్నారంటూ కమాన్‌పూర్ పోలీసులకు సోమవారం రాత్రి ఫిర్యాదు చేశారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు కూడా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే కావడం గమనార్హం. బాధితుడి ఫిర్యాదు మేరకు కమాన్‌పూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది. మండలంలో కొంత కాలంగా కాంగ్రెస్ శ్రేణుల మధ్య అంతర్గత విబేధాలు బహిరంగమవుతున్నాయి.తాజాగా మరో వివాదం కమాన్‌పూర్ మండల కాంగ్రెస్ పార్టీలో చోటు చేసుకోవడం శోచనీయంగా మారింది.

అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు తీర్చాలని మహాధర్నా

పెద్దపల్లి టౌన్, మార్చి17: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 17 నెలలు గడుస్తున్న అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు తీర్చలేదని, ఇప్పటికే అనేక మార్లు సీఎం దృష్టికి సమస్యలు తీసుకెళ్లిన రేపు, మాపు పేరుతో కాలయాపన చేస్తున్నాడని అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) అనుబంధ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీ జయలక్ష్మి ఆరోపించారు. సోమవారం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఐటీఐ నుండి అమరవీరుల స్థూపం వరకు రాల్యీ తీశారు. అనంతరం మహాధార్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడారు. జరుగుతున్న బడ్జెట్‌లోనే అంగన్వాడీ టీచర్స్ రూ. 18వేల వేతనం ప్రకటించాలని డిమాండ్ చేశారు. తరుచు ప్రభుత్వ పథకాల సర్వేకు అంగన్వాడీలను ఉపయోగించరాదని, ఆన్‌లైన్ పనిభ